01ATP31_01ATP31.qxd 31-08-2023 PM 10:43 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 01 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

# ఇసుక మాఫియాగా మారిన వైసిపి నాయకులు

### - 'ప్రైవేటు' పేరుతో దోచుకుంటున్న ప్రభుత్వ పెద్దలు
### - గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపణ


మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**

అధికారపార్టీ నాయకులు ఇసుక మాఫియాగా మారి రూ. వేల కోట్లు అక్రమంగా దోచుకుంటున్నారని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. గురువారం ధర్మవరంలోని తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాలుగేళ్ళుగా రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులు విచ్చలవిడిగా ఇసుక దోపిడీ చేస్తోందని ఆయన ఆరోపించారు. పేరుకు మాత్రం జయప్రకాశ్ సంస్థకు ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారని అయితే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ప్రతి నెలా రూ.1500 కోట్ల నుండి రూ.2వేల కోట్ల విలువ చేసే ఇసుకను ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారని ఆయన వాపోయారు. గత ప్రభుత్వంలో ఇసుకకు స్వల్ప ధరను నిర్ణయించినప్పటికీ ఆరు నెలల తరువాత దాన్ని రద్దుచేసి ఉచితంగా ఇసుకను ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వానికి సంవత్సరానికి రూ.730 కోట్ల నిధులు వస్తాయని చెబుతున్నప్పటికీ ప్రతి నెలా రూ.1500 కోట్ల నుండి 2వేల కోట్లు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో ఒక ట్రాక్టర్ ఇసుక రూ. 650 నుండి రూ.700లకు లభించేందని తెలిపారు. ఇప్పుడు అదే ఇసుకకు రూ.7500లు చెల్లించాల్సి వస్తోందని ఆయన వాపోయారు. ఇందుకు అధికారుల తోడ్పాటు ఉందని ఆయన వాపోయారు. తాము అధికారంలోకి వస్తే విచారణ జరిపిస్తామని తద్వారా అక్రమాలకు పాల్పడిన అధికారులు జైళ్ళకు వెళ్ళాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. 15 రోజుల్లో వచ్చే రూ.730 కోట్లు ప్రభుత్వానికి చూపుతున్నారన్నారు. అదే పోలవరం నిర్మాణంలో ఆ కాంట్రాక్టర్‌కు ఇసుకకు రూ.1500 కోట్లు అదనంగా ఇస్తున్నారని ఆయన వాపోయారు. గత ప్రభుత్వం పాలనలో ఇసుక, కంకర, మట్టి రాయల్టీ కింద 1.5 శాతం నుండి 2 శాతం రాయల్టీ తీసుకునే వారని తెలిపారు. ఇప్పుడు ప్రైవేటు సంస్థలకు రాయల్టీ వసూలును కట్టబెట్టారని వారు అధికారపార్టీ వారితో కలిసి 15 నుండి 16 శాతం రాయల్టీ విధించి దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.20వేల కోట్లు కాంట్రాక్టు పనులు ఉండగా రూ.3 వేల కోట్ల నుండి రూ.3200 కోట్లు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మవరం ఎంఎల్ఎతో పాటు మైన్స్ డైరెక్టర్ వెంకటరెడ్డి కలిసి వంద లారీల ఇసుకను కర్నాటకకు తరలిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని మైనింగ్ ద్వారా విచ్చలవిడిగా దోచుకుంటున్నారని తెలిపారు. వెంకటరెడ్డి మెరైన్‌లో పనిచేసే ఓ చిన్న ఉద్యోగని, అతనికి ఐఎఎస్ క్యాడర్ డిఎంజి ఉద్యోగం ఇచ్చారని తెలిపారు. ఆయన జీవితాంతం జైల్లో ఉండేవిధంగా సంపాదించారని ఆరోపించారు. అనంతపురం జిల్లాలో రూ.10 కోట్లు నెలకు సీనరేజ్ కట్టాల్సి ఉండగా వారు రూ.50కోట్లు వసూలు చేస్తున్నారని వాపోయారు. ఆ రూ.50వేల కోట్లు ఎక్కడ పోతున్నాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక ద్వారా నెలకు రూ.1500 కోట్లు వసూలు చేస్తుండగా, ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నది మాత్రం సంవత్సరానికి రూ.730 కోట్లేనని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీనరేజీ కింద కాంట్రాక్టర్లకు రూ.1500 కోట్లు ఇస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లకు సీనరేజీ ఎందుకు ఇవ్వాలి? ఇసుక నుండి రాయల్టీని ఎందుకు వసూలు చేయాలని ఆయన ప్రశ్నించారు. నాయకుల సొంతానికి ఈ విధంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలను నష్టపరిచేందుకే అధికారపార్టీ నాయకులు పూనుకున్నారని వాపోయారు. దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా ఉన్నారని ఆయన వాపోయారు. ఇళ్లు, స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా ఎంఎల్ఎలకు కప్పం కట్టాలని ఆయన తెలిపారు. అతితక్కువగా రూ.1 లక్ష ధరకు కొని రూ.10 లక్షలకు అమ్మిన స్థలాలపై కూడా విచారణ జరిపిస్తామని తెలిపారు. వీరి ద్వారా కొన్న వారికి చర్యలు తప్పవన్నారు. ఎంఎల్ఎ అక్రమాలపై ఒక జడ్జి, డిఎస్పిలతో సిట్ వేసి విచారణ జరిపిస్తామని ఆయన తెలిపారు. అన్యాయానికి గురైన వారితో ఫిర్యాదులు స్వీకరించి విచారణ జరిపిస్తామన్నారు. అధికారపార్టీ నాయకుల ఆగడాలను ప్రజలు భరించలేకపోతున్నారని, ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వెళ్ళినవారిని పరుగెత్తించి కొడతారని ఆయన తెలిపారు.

# ఒకే పోస్టుకు....ఏడుగురు టీచర్లకు బదిలీ ఆర్డర్లు జారీ...!




- ❖ ఉమ్మడి జిల్లాలో దాదాపు 60కిపై గవర్నమెంట్ ఆర్డర్లు
- ❖ పోస్టింగ్ ఆర్డర్ కోసం డీఈవో ఆఫీసు చుట్టు టీచర్ల ప్రదక్షణలు
- ❖ 20 మందికే క్లియర్ వెకెన్సీలున్నాయంటున్న జిల్లా విద్యాశాఖ
- ❖ అయోమయంలో మిగిలిన టీచర్లు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**

ఒక పోస్టుకు ఒక ఆర్డర్‌ను మాత్రమే ఇవ్వాల్సిన బాధ్యత ఆ శాఖ ఉన్నతాధికారులదే. కానీ ఆ శాఖ ఉన్నతాధికారులు ఏకంగా ఒకే పోస్టుకు ఏడుగురు టీచర్లకు బదిలీ ఆర్డర్లు జారీ చేయడం గమనార్హం. బదిలీ కోసం గవర్నమెంట్ ఆర్డర్లు తెచ్చుకున్న టీచర్లలో కొందరికి మాత్రమే క్లియర్ వెకెన్సీలున్నాయని, మిగిలిన టీచర్లకు ఎలాంటి వెకెన్సీలు లేవని జిల్లా విద్యాశాఖ అధికారులు చెబుతుండటంతో మిగిలిన టీచర్లు ఏమి చేయాలో దిక్కుతోచక అయోమయానికి గురవుతున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డిపల్లిలోని ప్రైమరీ స్కూల్‌లో ఒక ఖాళీ పోస్టుకు ఏడుగురు టీచర్లకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు బదిలీ ఆర్డర్లు ఇచ్చారు. అలాగే ఓడిసి మండలంలో టి.కుంట్లపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఒక గణితం పోస్టుకు మూడు ఆర్డర్లు, కదిరి గర్ల్స్ హైస్కూల్‌లో ఒక సోషియల్ పోస్టుకు మూడు బదిలీ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా అనంతపురం అర్బన్, రూరల్ మండలంలోని పలు స్కూల్స్‌లోని ఒక్కొక్క పోస్టుకు కూడా రెండు, మూడు బదిలీ ఆర్డర్లు జారీ చేశారు. ఇలా స్కూల్ అసిస్టెంట్లు 34 మంది, ఎస్జీటీలు 18 మంది, పీఈటీలు 2, మ్యాచ్‌వల్ 6 మొత్తం 62 మంది బదిలీ కోసం దొడ్డదారిలో గవర్నమెంట్ ఆర్డర్లు తెచ్చుకున్నారు. బదిలీ కోసం గవర్నమెంట్ ఆర్డర్లు తెచ్చుకున్న టీచర్లు తాము కోరుకున్న చోటే తమకు పోస్టింగ్ ఆర్డర్ ఇవ్వాలని గత కొన్ని రోజులుగా డీఈవో ఆఫీసు చుట్టు ప్రదిక్షణలు చేస్తున్నారు. పైగా ప్రజా ప్రతినిధులతో కూడా జిల్లా విద్యాశాఖ అధికారులపై ఒత్తిడి తెప్పిస్తున్నట్లు సమాచారం. అయితే ఇందులో కేవలం 20 మంది టీచర్లకు మాత్రమే క్లియర్ వెకెన్సీలున్నాయని, మిగిలిన వారికి ఎలాంటి వెకెన్సీలు లేవని జిల్లా విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. బదిలీ ఆర్డర్లు ఇచ్చేటప్పుడు రాష్ట్ర ఉన్నతాధికారులు ఏ పాఠశాలలో ఏ పోస్టు ఖాళీగా వుంది, ఎన్ని ఖాళీగా ఉన్నాయని తెలుసుకొని ఇచ్చింటే బాగుండేదని పలువురు టీచర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీలను స్పష్టంగా తెలుసుకోకుండా ఇష్టరాజ్యంగా గవర్నమెంట్ ఆర్డర్లు జారీ చేయడం వలన అందరికి పోస్టింగ్‌లు కేటాయించడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు నానా తంటాలు పడుతున్నారు. ఆర్డర్లు జారీలో పలు సంఘాల నాయకుల కీలక పాత్రః

జిల్లా కేంద్రంలో నివాసం ఉంటూ దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న టీచర్లు జిల్లా కేంద్రం, చుట్టు ప్రక్కల మండలాల్లో పనిచేయడానికి భారీగా ఖర్చు పెట్టుకొని బదిలీ కోసం దొడ్డదారిలో గవర్నమెంట్ ఆర్డర్లు తెచ్చుకోవడం జరిగింది. ఇలా బదిలీ ఆర్డర్లు తెచ్చుకొనే విషయంలో జిల్లాలోని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కీలక పాత్ర పోషించినట్లు ఆర్డర్లు తెచ్చుకున్న పలువురు టీచర్లే బహిరంగంగా చెబుతుండటం విశేషం. కానీ ఒకరికి కేటాయించిన స్థానాన్ని మరొకరికి తెలియకుండా మరి కొందరికి కేటాయించడంపై టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే బదిలీ కోసం గవర్నమెంట్ ఆర్డర్లు తెచ్చుకున్న టీచర్లలో ఎంత మందికి పోస్టింగ్ ఆర్డర్లు ఇస్తారో అన్నది వేచి చూడాల్సిందే.

**నిబంధనల ప్రకారంగానే పోస్టింగులు కేటాయిస్తాం: డీఈవో నాగరాజు**



ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 60 మందికి పైగా టీచర్లను బదిలీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరికి పోస్టింగ్‌లు కేటాయించడంలో పలు నిబంధనలు కూడా పెట్టారని, ఆ నిబంధనల ప్రకారంగానే పోస్టింగులు కేటాయిస్తామని, ఇందులో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదు.

# మాన్యువల్ స్కావెంజర్స్ గుర్తించేందుకు సర్వే

### -జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్


సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 31 ప్రభాతవార్త**


పాల్గొన్న అధికారులు

జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్‌ను గుర్తించేందుకు సర్వే చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ వ్యవస్థ నిర్మూలనపై మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులతో జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం 2013 ప్రకారం జిల్లాలో ఎంత మంది మాన్యువల్ స్కావెంజర్స్ వున్నారు, ఉంటే ఎంత మంది వున్నారు అనే దానిపై సర్వే నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ పబ్లిక్ ప్రాంతాల్లో ఎవరైనా వుంటే ఏం చేస్తున్నారు, ప్రభుత్వం నుండి ఎలాంటి సదుపాయాలు కల్పించాలి అనేది గుర్తించాలన్నారు. పది రోజుల గడువులోపు సర్వే రిపోర్ట్ అందచేయాలని అప్రూవల్ ఇచ్చేటప్పుడు మరుగుదొడ్డికి గుంతలు తవ్విస్తున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. డ్రైనేజీలకు మరుగుదొడ్డి పైపులైన్ కనెక్షన్ ఇచ్చి వుంటే అలాంటి వారిపై పెనాల్టీలు వసూలు చేయాలన్నారు. సర్వే పూర్తి చేసి గుర్తించిన వారు బతికేందుకు ప్రభుత్వం నుండి పునరావాసం, ఆర్థిక సహాయం కల్పించేలా చూడాలన్నారు. సఫాయి కర్మచారులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గైడెన్స్ ప్రకారం వారికి మాస్క్, గ్లౌజులు, బూట్లు, ఆయిల్, సబ్బులు, హెల్మెట్, సెఫ్టీ ప్యాక్, ఫస్ట్ ఎయిడ్‌బాక్స్, తదితర 44 రకాల భద్రతా పరికరాలు, సదుపాయాలు కల్పించాలన్నారు. మున్సిపాలిటీ స్థాయిలో శానిటేషన్ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో, గ్రామస్థాయిలో వెల్ఫేర్, పంచాయతీ సెక్రటరీలతో సమావేశాలు నిర్వహించాలని, వారికి ఈ వ్యవస్థపై అవగాహన కల్పించాలన్నారు. సఫాయి కర్మచారి కుటుంబసభ్యులు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి వారు స్వయం ఉపాధి పొందేలా చూడాలని, అర్హత కలిగిన దరఖాస్తులను పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రామిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, డిపిఒ ప్రభాకర్‌రావు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి దేవి, ఎల్‌డిఎం సత్యరాజ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుజాత, విజిలెన్స్ కమిటీ మెంబర్ పెన్నోబులేసు, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# యువగళం పేరు చెబితే వైసీపీలో వణుకు పుడుతోంది

### - ఎమ్మెల్యే సోదరులకు ఎవరు భయపడొద్దు వచ్చేది మన ప్రభుత్వమే - సంఘీభావ పాదయాత్రలో మాజీ మంత్రి పరిటాల సునీత


యువగళం సంఘీభావ యాత్ర చేస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

యువగళం పేరు చెబితేనే వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతోందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నారాలోకేస్ చేపట్టి యువగళం పాదయాత్ర 200 రోజులు పూరైన సందర్భంగా, గురువారం చెన్నేకొత్తపల్లి మండలంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర శ్రీ లక్ష్మినరసింహాస్వామి దేవస్థానం, పోతులయ్య స్వామి దేవస్థానం, పెద్దమ్మ దేవస్థానం, రామాలయం, బీరప్పస్వామి దేవస్థానం, నాగభావి ముత్యాలమ్మ దేవస్థానం, కొల్లాపురమ్మ దేవస్థానాలలో పూజలు నిర్వహిస్తూ, శివాలయం వరకు రెండు కిలోమీటర్ల మేర సాగింది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి క ఆవాలని సునీత కోరడం జరిగింది. ఈ పాదయాత్రలో నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని, నారా లోకేష్ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. సంఘీభ్యావ పాదయాత్ర సందర్భంగా చెన్నేకొత్తపల్లి బస్టాండ్ సెంటర్‌లో సునీత మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర చేపట్టిన రోజు నుంచి వైసీపీ నాయకులు ఎన్నో అడ్డంకులు సృష్టించారన్నారు. కానీ లోకేష్ ఎక్కడా తగ్గకుండా దిగ్విజయంగా కొనసాగించారన్నారు. కాళ్లకు బొబ్బలు వస్తున్నా, ఎండనక వాననక పాదయాత్రలో ముందుకెళ్తున్నారన్నారు. ఇప్పటికే 15 జిల్లాలో 77 నియోజకవర్గాల్లో 2709 కిలోమీటర్ల మేర యాత్ర సాగిందన్నారు. ఎక్కడికక్కడ సమస్యలు తెలుసుకుంటూ, ఎమ్మెల్యేల అవినీతిని బయటపెడుతూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇటీవల టిడిపి ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు భోసా కల్పిస్తోందన్నారు. మహిళలు, నిరుద్యోగులు, రైతుల కోసం పథకాలు తీసుకొచ్చారన్నారు. సీఎం జగన్ మొదట చెప్పిన విధంగా కాకుండా అన్ని పథకాల్లో కోతలు విధిస్తూ.. ప్రజలను మోసం చేశారని సునీత విమర్శించారు.

**గాయత్రి డెయిరీ యాజమాన్యాన్ని 6 కోట్లు డిమాండ్ చేసింది నిజం కాదా.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులకు సునీత ప్రశ్న**

రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోదరుల దౌర్జన్యాలకు హద్దే లేకుండా పోయిందని ఈ సందర్భంగా సునీత ధ్వజమెత్తారు. గాయత్రి డెయిరీ వారితో ఎమ్మెల్యే సోదరులు ఆరు కోట్లు డిమాండ్ చేశ్భారని విమర్శలు చేశారు. రాప్తాడు సమీపంలో ఏపిఐఐసి ద్వారా ఇదే ప్రభుత్వంలో మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో గాయత్రి డెయిరీ కోసం 10 ఎకరాలు రైతుల నుంచి సేకరించారన్నారు. అయితే ఇప్పటి వరకు దానికి పరిహారం ఇవ్వలేదన్నారు. రైతులు ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇవ్వలేదని, ఏవేట కారణాలు చెబుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇటు గాయత్రి డెయిరీ వారి నుంచి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి 6 కోట్లు డిమాండ్ చేశారని, వారు 2 కోట్లు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయన్నారు. కానీ ఇప్పుడు భూమి చదును చేస్తుంటే ఎమ్మెల్యే సోదరులురాజారెడ్డి, చందులకు కూడా చెరో రెండు కోట్లు ఇవ్వాలంటూ వారిని అడ్డుకున్నారన్నారు. 4 కోట్లు ఇస్తే కానీ పనులు చేయనివ్వమని బెదిరించారన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి చెప్పినా ప్రయోజనం లేదన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే అభివృద్ధికి అడ్డుకుని తన స్వార్థ స్వలాభం కోసం తన సామాజిక వర్గాన్ని కూడా లెక్క చేయకుండా ధనార్జనే ధ్యేయంగా దందాలు చేస్తున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఒక వైసీపీ నాయకుడు ప్రజలు నడిచే మెయిన్ రోడ్డును కూడా కబ్జా చేసి ఇళ్లు నిర్మించుకుంటున్నారంటే వీరి దౌర్జన్యాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ వైసీపీ నాయకులు దౌర్జన్యాలు ఇక ఎన్నో రోజులు సాగవని, వచ్చే తెలుగు దేశం పార్టీనేనని ఎవరూ భయపడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా నాలుగేళ్ల పాలనలో అవినీతి అక్రమాలే..

### - రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనం - టిడిపి అధికారంలోకి రావడం చారిత్రక అవసరం



పాదయాత్ర చేపడుతున్న కందికుంట, టిడిపి శ్రేణులు

**కదిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

వైకాపా నాలుగేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వైకాపా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం సుదీర్ఘమైన పాదయాత్ర 200 రోజుల మైలురాయిని అధిగమిస్తున్న సందర్భంగా గురువారం పట్టణంలో కందికుంట ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి లోకేష్‌కు సంఘీభావంగా పాదయాత్ర చేపట్టారు. ముందుగా శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. శివాలయం, కోనేరు, రాయలసీమ సర్కిల్, టవర్‌క్లాక్, మున్సిపాల్ ఆఫీసర్, మహాత్మాపూలే సర్కిల్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా మీడియాతో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న అరాచక పాలనలో ఇబ్బందులు పడుతున్న ప్రజల బాగోగులను గమనించడానికి వారి జీవితాల్లో భవిష్యత్తులో మార్పు తీసుకురావాలన్న అవగతం చేసుకోవడానికి, ఆలోచన తీసుకురావడానికి చేసిన వంటి సుదీర్ఘమైన పాదయాత్రలో భాగంగా 200 రోజుల మైలురాయిని లోకేష్ అధిగమించడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఆయనకు మద్దతుగా పట్టణంలో సంఘీభావ యాత్ర చేపట్టామన్నారు. వైకాపా పాలనలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో అవకతవకలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతయావత్ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనం దిశలో ఉందని పూర్తి స్థాయిలో అడుగంటి పోయిందన్నారు. వాలెంటరీ వ్యవస్థ ద్వారా అన్ని వ్యవస్థలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. వైకాపా అరాచకాలను ఎండగట్టే విధంగా ఉద్యమాలు చేపడుతామన్నారు. వచ్చే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం చారిత్రకమైన అవసరమని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి పున:వైభవం వస్తుందని ప్రజలను చైతన్య పరుస్తూ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. లోకేష్ పాదయాత్రపై మొదట హాళ్ళన చేసిన వ్యక్తులకు 200 రోజులు సుదీర్ఘమైన పాదయాత్ర ఒక చెంప పెట్టు. వాళ్లు సంధించిన ప్రశ్నలకు అన్నింటికీ కూడా ఆయన సమాధానం చెబుతూ పాదయాత్ర కొనసాగిస్తున్నా రన్నారు. 200 రోజులు పాదయాత్రలో ఎన్ని ఆటంకాలు సృష్టించినా ఈప్రభుత్వం ఎన్ని రకాలుగా అడ్డుకోవాలని ప్రయత్నం చేసినా, గొంతు నొక్కేయాలని చూసినా చేసిన ప్రతి ప్రయత్నాన్ని అధిగమిస్తూ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. లోకేష్ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుం దని, భావి తరాలకు స్ఫూర్తిగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్‌బాబు, రాజేంద్రనాయుడు, తెలుగు దేశం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి టిపిఎస్‌ను సరెండర్ చేయండి

### -వైసిపి కౌన్సిలర్లు -నల్ల రిబ్బన్‌తో టిడిపి కౌన్సిలర్ నిరసన


టిపిఎస్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్ శివ

**హిందూపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త**


నిరసన తెలుపుతున్న టిడిపి మహిళా కౌన్సిలర్

విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న స్థానిక మున్సిపాలిటీలోని టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రహిమాన్‌ను మున్సిపల్‌శాఖకు రిటర్న్ సరెండర్ చేయాలని అధికారపార్టీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో గురువారం చైర్‌పర్సన్ ఇంద్రజ, కమీషనర్ ప్రమోద్‌కుమార్‌ల నేతృత్వంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. 33వవార్డు వైసిపి కౌన్సిలర్ శివకుమార్, రామచంద్ర, తదితర కౌన్సిలర్లు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పట్టణంలో నిర్మాణాలకు అనుమతుల కోసం టౌన్‌ప్లానింగ్ శాఖను ఆశ్రయిస్తుంటే ఇదే అదునుగా భావించి పొంతన లేని కారణాలు చూపుతూ ఉద్దేశ్యపూర్వకంగా తిప్పించుకుంటూ లబ్ధిదారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఉద్యోగి అవసరం లేదంటూ టిపిఎస్‌ను సరెండర్ చేయాలని లిఖితపూర్వకంగా లేఖను వారు అందచేశారు. ఇదిలా వుండగా ముదిరెడ్డిపల్లిలోని 36వవార్డు టిడిపి మహిళా కౌన్సిలర్ భారతి తన వార్డులో అభివృద్ధి పనులు జరగడంలేదని ఎన్నిమార్లు చెప్పినా అధికార వైసిపి పాలకపక్షం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ తన కళ్లకు, నోటికి నల్ల రిబ్బన్ కట్టుకుని సమావేశంలో కూర్చుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఆమెకు మద్దతుగా టిడిపి విపక్ష నేత రమేష్‌కుమార్ మాట్లాడుతూ టిడిపి కౌన్సిలర్ల వార్డుల్లో పక్షపాత రీతిలో అభివృద్ధి పనులు జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన వైఖరి మార్చుకోవాలని త్వరగా అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామి ఇచ్చారు. 14వవార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ వారం రోజుల నుండి నీటి సరఫరా నిలిచిపోయి తన ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. వైసిపి కౌన్సిలర్లు గిరి, రహమత్‌బీ నీటి సమస్యపై మాట్లాడుతూ తమ వార్డుల్లో ఇదే పరిస్థితి నెల కొందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషనర్, డిఇ తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, కౌన్సిలర్లు మద్దన జయప్ప, రాఘవేంద్ర, మల్లికార్జునగౌడ్, సతీష్‌కుమార్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# అన్నా చెల్లెళ్ల అనురాగం వెల కట్టలేనిది : ఎమ్మెల్యే అనంత


ఎమ్మెల్యే అనంతకు రాఖీ కడుతున్న వైసీపీ మహిళా విభాగం నాయకురాళ్లు

**అనంతపురం సిటీ, ఆగస్టు 31 ప్రభాతవార్త**

భారతీయ సంస్కృతిలో అన్నా చెల్లెళ్ల అనుబంధం వెలకట్టలేనిదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి వైసీపీ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళా నేతలు రాఖీని కటి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీపౌర్ణమి నిలుస్తుందన్నారు. ఎక్కడెక్కడో ఉన్న అన్నా చెల్లెళ్లను, అక్కా తమ్ముళ్లను కలిపేందుకు రాఖీ పౌర్ణమి వేదికగా నిలుస్తోందన్నారు. సమాజంలో మహిళల శక్తి ఎంతో విలువైనది, శక్తివంతమైనదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా శక్తిని గుర్తించి అన్ని పథకాలు, పదవులలోనూ మహిళలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సంకల్పంతో సంక్షేమ పథకాలు మహిళల ఖాతాలలోనే జమా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా నేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ మహిళా నేతలు మునీరా, సుజాత, రాధయాదవ్, మల్లెల రాజీ, గౌరి, శోభ, అనిత, ఉషాలతోపాటు పలువురు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తాజా చిత్రం 'మ్యాడ్'

సూర్యదేవర నాగవంశీ తెలుగు చిత్రసీమలో అగ్రనిర్మాతల్లో ఒకరిగా ఎదిగారు. సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుటుంబ నుంచి వచ్చిన ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, గొప్పపేరు సంపాదించుకున్నారు. వరుస సినిమాలతో దూసుకు పోతున్న సితార సంస్థ వైవిధ్యమైన చిత్రాలను అందిస్తోంది.. అలాగే, సూర్యదేవర నాగవంశీ తన నిర్మాణ సంస్థ ద్వారా ప్రతిభావంతులైన దర్శకులకుఅవకాశాలు ఇవ్వటంపై దృష్టి సారించారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సతీమణి సాయి సౌజన్య సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ తెలుగులోఒ నాణ్యమైన సినిమాకు పర్యాయ పదాలుగా మారాయి. ఈ సంస్థలు ఇతర భాషలతోపాటు పాన్‌ఇండియా మార్కెట్‌లోకి ప్రవేశం




చాయి.. తాజాగా సూర్యదేవర నాగవంశీ రక్షాబంధన్ సందర్భంగా తమ సంస్థ నుంచి ఒక ప్రత్యేక చిత్రాన్ని ప్రకటించారు. చినబాబు కుమార్తె, నాగవంశీ సోదరి హారిక సూర్యదేవర ఈకొత్త చిత్రం ప్రొడక్షన్ నెం18లో నిర్మాతగా పరిచయం అవనుండటం విశేషం. నాగవంశీ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని సాయిసౌజన్య, హారిక సూర్యదేవర నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి మ్యాడ్ అనే టైటిల్‌ను ఖరారుచేశారు.నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ శ్రీ గౌరీ ప్రియారెడ్డి, అనంతిక సునీల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఈచిత్రంలో నటిస్తున్నారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

# 'మన్ను బాయ్' రిలీజ్ డేట్




అద్భుతమైన ప్రాజెక్టులను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అభిషేక్ పిక్చర్స్ అభిషేక్ నామా, వెరీ టాలెంటెడ్ ఆదిత్య గంగసానిని హీరోగా పరిచయం చేస్తూ కొత్త చిత్రాన్ని ప్రకటిం చారు. ప్రణయ్ మైకల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుంది. దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు ఈచిత్రానికి మన్ను బాయ్ అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. గురువారం సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. మాస్ అవతార్‌లో ఆదిత్య గంగసాని కన్పించారు. ఆదిత్య డ్రమ్స్ కొడుతూ కన్పించారు. ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంటోంది. ఈచిత్రానికి యంగ్ టాలెంట్ టీం పనిచేస్తోంది.అబే సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 8న ఈచిత్రం రాబోతోంది.

vaartha.com



న్యూ ఫోటోషూట్: జాన్వీకపూర్

# కేథరిన్ థెరిసా, సందీప్ మాధవ్ జంటగా



జార్జిరెడ్డి, వంగవీటి వంటి వరుస విజయాలతో దూసుకెళ్తున్న వెర్సటైల్ యాక్టర్ సందీప్ మాధవ్ మరొక డిఫరెంట్ చిత్రంతో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఇద్దరమ్మాయి లతో, సరైనోడు, రీసెంట్‌గా వాల్తేరు వీరయ్య వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన గ్లామరస్ బ్యూటీ కేథరిన్ థెరిసా ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీ మహా విష్ణువు మూవీస్ , పల్లి పైడ య్య ఫిలిమ్స్ పతాకాలపై సోమ విజయ్ ప్రకాష్ నిర్మాణంలో టాలెంటెడ్ దర్శకుడు అశోక్ తేజ దర్శకత్వంలో దావులూరి జగదీష్, పల్లి కేశవరావు సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 చిత్రం ఫస్ట్‌షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. నిర్మాతల్లో ఒకరైన దావులూరి జగదీష్ మాట్లాడుతూ, కేథరిన్, సందీప్ మాధవ్ కాంబినేషన్‌లో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రాబోతోందన్నారు. పవర్‌ఫుల్ పోలీసు క్యారెక్టర్‌లో సందీప్ మాధవ్ నటిస్తున్నాడని అన్నారు. చివరి షెడ్యూల్‌ను సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభించి కంటిన్యూగా జరపాలని ప్లాన్ చేశామన్నారు. టైటిల్‌ను సెప్టెంబర్ 6న ప్రకటించనున్నామని అన్నారు. అద్భుతమైన క్వాలిటీతో ప్రేక్షకులు థ్రిల్ ఫీలయ్యేలా రూపొందిస్తున్నామని తెలిపారు.

# విశ్వక్‌సేన్ యాంకర్‌గా..



ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' సరికొత్త కంటెంట్‌తో రాబోతున్నామని పేర్కొంది.. రియాలిటీ షో ఫ్యామిలీ ధమాకా..ను ప్రేక్షకులకు అందించనుంది.. సెప్టెంబర్ 8నుంచి ఈ షో స్ట్రీమింగ్ కానుంది..ప్రేక్షకుల్లో ఉత్తేజాన్ని పెంచేలా భావోద్వేగాలు, సవాళ్ల కలయికతో ఉండ బోతోందని పేర్కొన్నారు. కుటుంబాల మధ్య అనుబంధాలను తెలియజేసేలా ఉండేఈ షోకు ప్రముఖ యువ హీరో విశ్వక్‌సేన్ హోస్ట్‌గా కన్పించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఫ్రిమాంటిల్ ఇండియా నిర్మిస్తోంది. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఆహా ఫ్యామిలీ ధమాకాతో నేను హోస్ట్‌గా మారటం మర్చిపోలేని అనుభూతి అన్నారు. ఎంతోథ్రిల్లింగ్‌గా ఉందన్నారు. ఈ షో ద్వారా ఎన్నో కుటుంబాలను కలిశానని, చాలా ఆనందంగా ఉందనానరు. కార్యక్రమంలో సీనియర్ వైస్‌ప్రెసిడెంట్, నాన్‌సబ్‌స్క్రిప్షన్ రెవెన్యూ బిజినెస్, కంటెంట్ హెడ్ వాసుదేవ్ కొప్పినేని, ఫ్రిమాంటల్ ఇండియా ఎండి ఆరాధనా బోలా తదితరులు మాట్లాడారు.




## జీబ్రా.. డబ్బింగ్ పనులు



టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జీబ్రా... పద్మజ ఫిలింస్ ప్రై.లి , ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎస్‌రెడ్డి బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రియా భవానీశంకర్, జెన్నిఫర్ పిసినాటో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా హీరో సత్యదేవ్ జీబ్రా డబ్బింగ్ స్టార్ట్‌చేశారు. ఈసందర్భంగా స్టూడియో నుంచి డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ఇదివరక ఎన్నడూ చూడని ఆర్థిక నేరాల నేపథ్యంలో యదార్ధ సంఘటన స్ఫూర్తితో ఈచిత్రం రూపొందుతోంది.. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానుంది.

## గడ్డమే అవకాశాలు తెచ్చిపెట్టింది...




బుల్లితెరపై, బిగ్‌స్క్రీన్‌పై నవ్వుల జల్లు కురిపిస్తూనే ఉన్న నటుడు జబర్దస్త్ నవీన్.. గడ్డ నవీన్, నవీన్ ఇటి, జూనియర్ రాఘవేంద్రరావు, ఇలా ఎన్నో పేర్లతో పాపులర్ అయ్యారు. వరుస సినిమాలతో, విభిన్న పాత్రలతో బిజీగా ఉన్నారు. 25 ఇయర్స్ ఇండస్ట్రీ జబర్దస్త్ గడ్డం నవీన్ పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో మాట్లా డారు. ఇది 47వ పుట్టినరోజు.. సినీ ఇండస్ట్రీకి 1995లో ఎంట్రీ ఇచ్చాను. అప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు చూశాను..ఈ ఏడాది చాలా సంతృప్తికరమైన జర్నీ సాగుతోంది.. మళ్లీ జబర్దస్త్‌లోకి వచ్చే అవకాశం వచ్చింది.. అమెరికా వెళ్లా లనే చిరకాల కోరిక. వెంకట్ దుగ్గిరెడ్డి, దర్గా నాగిరెడ్డి సహకారంతో అమెరికా వెళ్లాను. రామ్‌చరణ్, శంకర్, దిల్‌రాజు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న గేమ్ చేంజర్ చిత్రంలో మంచి అవకాశం దక్కింది.. దీంతోపాటు 10 సినిమాలు పూర్తి అయినవి ఉన్నాయి. వాటిలో విక్టరీ వెంకటేష్ సైంధవ్ సినిమా.. సందీప్ కిషన్ సినిమా చేస్తున్నారు. మా పెద్దబాబుకి డిగ్రీలో గోల్డ్‌మెడల్ సాధించటం ఆనందంగా ఉంది.. అందుకే ఈ ఏడాది పుట్టినరోజుని సంతృప్తికరంగా జరుపుకుంటున్నాను. నన్ను ఎవరికి వచ్చినట్టు వాళ్లు పిలుస్తారు. మొదట్లో నవీన్ అని, జబర్దస్త్ కి వచ్చాక జబర్దస్త్ నవీన్ అని గడ్డం ఉన్నపుడు గడ్డం నవీన్ అని పిలిచేశారు. నాకు జబర్దస్త్ లైఫ్ ఇచ్చింది కాబట్టి జబర్దస్త్ గడ్డం నవీన్ అని పిలిస్తే చాలా హ్యాపీగా ఫీల్ అవుతాను. గడ్డం నాకు డబుల్ ప్లస్ అయ్యింది.పరిస్థితులు బాగాలేనపుడు అనుకోకుండా పెంచాను. కానీ అదే అవకాశాలు తెచ్చిపెట్టింది.. గడ్డం నవీన్ అంటేనే గుర్తుపడుతున్నారు. విదేశాల్లో కూడ మన తెలుగువారు ఆదరిస్తున్నారు. మరిన్ని అవకాశాలు ,నటుడిగా మంచి పేరు రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. మా తల్లిదండ్రులు కృష్ణ, సక్కుబాయి.. మాది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశారు. అయినా ఆర్థిక కష్టాలు మా కుటుబాన్ని వెంటాడేవి.. చదువు కుంటూనే మెకానిక్ షాపు, బట్టల షాపు, చిరు వ్యాపారాలు చేశాను. ఒకానొక సమయంలో ఆఫీస్ బాయ్‌గా కూడ పనిచేశాను. ఆక్రమంలో 1995 నుంచి సినీ అవకాశాలు కోసం ప్రయత్నం చేశాను. అపుడే పెళ్లిచేసుకున్నాను. నా భార్య పేరు బాబితా.. ఇద్దరు కొడుకులు పవన్ దినేష్, అక్షయ్ కుమార్, ఫ్యామిలీతో హ్యాపీగా ఉన్నాను. నా తల్లిదండ్రులు నటుడుగా నేను ఎదగాలని కోరుకున్నారు. కానీ వాళ్ల లేరు. అదే నాకు పెద్ద బాధ కలుగుతుంది. తమ్ముడు కిషోర్ చెల్లి రాణి ఉన్నారు. పుట్టింది పెరిగింది సికింద్రాబాద్ బాలంరాయ్‌లోనే..

# అశోక్ గల్లాకు జోడీగా మిస్ ఇండియా మానస వారణాసి

హీరో చిత్రంతో గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చిన సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన రెండో సినిమా అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు. అశోక్ గల్లా 2 చిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్ నంబర్1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్)' సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కె.సాగర్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ఈచిత్రం లో అశోక్ గల్లాకు జోడీగా మిస్ ఇండియా 2020 మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది.. గురువారం ఫస్ట్‌లుక్ పోస్టర్ ద్వారా ఆమెను సత్యభామగా పరిచయం చేశారు. ట్రెడిషినల్ గెటప్‌లో హాఫ్ శారీలో ఆమె అందంగా కన్పిస్తోం ది.. ప్లజెంట్ స్మైల్ ఆమె పాత్రకు మరింత ఎలిగెన్స్‌ని జోడిస్తోంది. అశోక్ గల్లా పుట్టిన రోజు సందర్భంగా ఆయన పాత్రను పరిచయంచేస్తూ గతంలో మేకర్స్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేశారు. అశోక్ గల్లాని యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది.. ఈచిత్రంలో అశోక్‌గల్లా రగ్గడ్, మాస్ లుక్‌లో కన్పించ నున్నారు. బీమ్స్ సిసి రోలియో సంగీతం అందిస్తు న్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ జరుగుతోంది.



# సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్



ఎట్టకేలకు ఎన్నో రోజులుగా అభిమానులు,ప్రేక్షకులు ఎదురుచూసిన సమయం వచ్చేసింది.. వారి నిరీక్షణకు తెర పడింది.గురువారం షారూఖ్‌ఖాన్ హీరోగా నటించిన భారీ బడ్జెట్ మూవీ జవాన్ ట్రైలర్ విడుదలైంది.. బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూఖ్ నటిం చిన చిత్రం జవాన్.. అట్లీ దర్శకుడు.. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటించింది. విజయ్ సేతుపతి ప్రతినాయ కుడిగా కన్పించనున్నారు. గురువారం నయనతార ఇన్‌స్టాగ్రామ్‌లోకి అడుగుపెట్టారు. ఇది ఆమె అభిమా నులకు ఎంతో ఆనందకరమైన విషయం. అయితే ఆమె ముందుగా అందులో జవాన్ ట్రైలర్‌ను పోస్ట్‌చేయటం అందరికి రెట్టింపుసంతోషాన్ని ఇచ్చింది.శుక్రవారం నుంచి ఈసినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 7న ఈచిత్రం హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో ఈచిత్రాన్ని గౌరీఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'ఖుషి'తో హిట్ కొట్టబోతున్నాం



తన కొత్త సినిమా ఖుషి ప్రచారంలో భాగంగా నేషనల్ వైడ్ అభిమానులతో క్యూ అండ్ ఏ నిర్వహించారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ,, యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ క్యూ అండన ఏ లైవ్ స్ట్రీమ్ అయ్యింది.. ఫ్యాన్స్‌తో ఈ ఇంటరాక్షన్‌లో ఖుషి హైలెట్స్‌తో పాటు పర్సనల్ లైఫ్‌లో తన అభిప్రాయాలు , జీవితాన్ని తాను చూసే పర్స్పెక్టివ్ గురించి వివరించారు. ఈ లైవ్ ఇంటర్వ్యూలో ఖుషి హీరోయిన్ సమంత, డైరెక్టర్ శివ నిర్వాణ, ప్రొడ్యూసర్ రవిశంకర్, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహాబ్ ఖుషి జర్నీ గురించి మాట్లాడారు. ఈసినిమాలో నటించటాన్ని ఎంజాయ్ చేశామని, ఈసిని మాకు సమంత, శివ నిర్వాణ వంటి మంచి టీం దొరికిందన్నారు. వీళ్లంతా ఎవరి పనివాళ్లు కరెక్టుగా చేస్తారన్నారు. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో లవర్‌బాయ్‌గా నటించానని, ఆ తర్వాత మ్యారీడ్ బాయ్‌గా కన్పిస్తానని అన్నారు. నేను ఇప్పటి వరకు హజ్బెండ్ క్యారెక్టర్ చేయలేదన్నారు. ఫుల్ ఫన్ అండ్ డ్రామాతో సాగే సినిమా అన్నారు. ఎమోషన్, రొమాన్స్, యాక్షన్ కంటే ఫన్‌ను ఎక్కువగా ఎంజాయ్ చేశానని అన్నారు. టైటిల్ సాంగ్ వినగానే బాగా నచ్చిందని, ఆ పాట ముందు మోషన్ పోస్టర్‌కు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అనుకున్నామని ఇంప్రెసివ్‌గా ఉండ టంతో సామ్, శివ నేను కలిసి హేషమ్‌తో మాట్లాడి దాన్ని ఫుల్‌సాంగ్ చేశామన్నారు. సమంత తెలివైన అమ్మాయి అని, శివ,నేను మూవీ గురించి డిస్కస్ చేసేటపుడు ఆమె మంచి ఐడియాస్ చెప్పేదన ఇఅన్నారు. నాకు మంచి ఫ్యాన్స్ ఉన్నారని, లైగర్ ఫ్లాప్ అయినపుడు నెక్ట్స్ మూవీ హిట్ కొట్టాలి అన్నా... అంటూ అనేవారని అన్నారు. వాళ్ల ముఖాల్లో సంతోషం చూసేందుకు ఖుషితో హిట్ కొట్టబోతున్నామని అన్నారు. డ్రీమ్ క్యారెక్టర్లు అంటూ ప్రత్యేకంగా ఏమీ లేవని, ఇపుడు చేసిన ఖుషి, తర్వాత చేస్తున్న వీడీ12, వీడీ 13 సినిమాలకు సూపర్బ్ స్క్రిప్టులు ఉన్నాయన్నారు. అలాంటి స్క్రిప్టుల్లో నటిస్తానని ఊహించలేదన్నారు

# 'సగిలేటి కథ'



రవి మహాదాస్యం, విషిక లక్ష్మణ్ జంటగా నటిస్తున్న చిత్రం 'సగిలేటి కథ',. రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈచిత్రానికి రాజశేఖర్ సుద్మూన్ దర్శకత్వం వహించారు. హీరో నవదీప్ సి-స్పేస్ సమర్పణలో షేడ్ ఎంటర్‌టైన్‌మెంట్, అశోక్ ఆర్ట్స్ బ్యానర్‌లో దేవీ ప్రసాద్ బలివాడ, అశోక్ మిట్లపల్లి సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ ప్రేక్షకుల నుంచి అశేషమైన ఆదరణ పొందటంతో విడుదలైన సాంగ్స్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. ఈసినిమాలోని అట్టా ఎట్టాగా రెండో లిరికల్ సాంగ్‌ను మ్యూజిక్ డైరెక్టర్ రథన్ డిజిటల్ లాంచ్ చేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# 'ది ఫ్రీలాన్సర్'



ఎక్స్‌ట్రాక్షన్ మిషన్‌లో ఓ వ్యక్తి , యద్ధచాయలతో ఉన్న సిరియాలో బందీగా ఓ యువతి, మృత్యు లోకం నుంచి ఆమెఎలా తప్పించుకుంది? ఈ ఏడాది అతి పెద్ద ఎక్స్‌ట్రాక్షన్ సిరీస్ ' ది ఫ్రీలాన్సర్' ను విడు దల చేసేందుకు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సిద్ధమైంది.. ఈసిరీస్ శిరీష్ తొరట్ రచించిన ఎ టికెట్ టు సిరియా పుస్తకం ఆధారంగా బాప్ దులియా దర్శకత్వంలో రూపుదిద్దుకుంది.. ఫ్రైడే స్టోరీ టెల్లర్స్ దీన్ని నిర్మించింది. క్రియేటర్, షో రన్నర్గా రజ్ పాండే. 2023 సెప్టెంబర్ 1న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానున్న ' ది ఫ్రీలాన్సర్'లో ప్రముఖ నటుడ మోహిత్ రైనా, పాతతరం నటుడు అనుపమ్‌ఖేర్‌తోపాటు కశ్మీరా పర్దేశి నటించారు..